# గోవుమాలక్ష్మికి కోటి దండాలు


## బూదాటి వెంకటసుబ్బారావు

కళ్ళు! పార్వతి కోపానికి నవ్వు వచ్చింది శివుడికి. పైకి నవ్వేశాడు కూడా!!

"ఎందుకోయ్ పారూ అంతకోపం! అతనంత భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తుంటే మెచ్చి, వరాలివ్వటానికి బదులు కోపగిస్తావెందుకు!" పార్వతికి కోపం వచ్చినపుడు చిలిపిగా 'పారూ' అనటం శివుడికి సరదా!

"కంటి నిండా నిద్ర పోనీయకుండా తెల్లవారు ఝామునే ఈ పూజలేమిటండీ! రోజూ ఇదే భాగోతం! అయినా ఇతనొక్కడేనా మీ భక్తుడు! మిగతా వాళ్ళు లేరూ! వాళ్ళంతా కూడా ఇలాగే ఊరు నిద్రలేవక ముందే పూజలూ పునస్కారాలు





అంటూ మనకు నిద్రలేకుండా చేస్తున్నారా? అసలే చలి రోజులు కూడాను! తెల్లవారే వరకు కంటినిండా నిద్ర పోవటానిక్కూడ లేక పోయింది!" పార్వతి కనుకొనల్లోంచి జారిన నీటి బొట్లు మంచులో కలిసి పోయాయి.

"అతనిపై అంత కోపమెందుకు దేవీ! అర్ధరాత్రయినా, అపరాత్రయినా అతని పూజలు మనం స్వీకరించక తప్పదు. అతడు అందరి లాంటివాడు కాదు! కారణజన్ముడు!" నిద్రలేమితో మండుతున్న కళ్ళను ఎడం చేత్తో రుద్దుకుంటూ నోరు తెరసి వినసాగింది పార్వతి.

"క్రమం తప్పకుండా నాపూజలు చేయటం అతని దిన చర్యలో తొలి భాగం. నాపూజ చేయకుండా అతడు దిన చర్య ప్రారంభించడు! ప్రతి రోజూ అందరి కంటె ముందుగా నన్ను సేవించడం వలన అతని కార్య సాధన సులభతర మవుతుంది. అతడు సాధించ బోయే ఒక మహత్తర కార్య సాధనలో అప్పుడప్పుడూ మనకీ నిద్రా భంగాలు తప్పవు!" పార్వతి తెరచిన నోరు మూసి, ఇదంతా నిజమా అన్నట్లూ చేప పిల్లలాంటి కళ్ళను రెపరెపలాడించింది. కోపం పోయి, ఆశ్చర్యం, ఆ భక్తుడెవ్వరో, ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం చోటు చేసుకున్నాయి.

"ఎవరు స్వామీ ఆ భక్తుడు? అతడు సాధించబోయే కార్యమేమిటి?"

* * *

చక్రపాణి హైదరాబాదులో ఓమందులు తయారు చేసే కంపెనీలో స్టెనో. చాల చిత్రమైన మనిషి. పాతికేళ్ళ వయస్సుకే ఏభై యేళ్ళ అలవాట్లు అంటారు అతన్ని గురించి తెలిసిన వాళ్ళు!

ఝాము ప్రొద్దుండగానే నిద్ర లేస్తాడు! మడి పేరుతో తడి బట్టలు కట్టుకుని, పెరట్లో పూలు పత్రాలు కోసి శివ పూజతో గాని దిన చర్య ప్రారంభించడు. చిత్తకార్తె వానలైనా పుష్య మాసపు చలైనా తెల్లవారు ఝామున లేవటం, శివ పూజ చేయటం మానడు!

చక్రపాణి అసలు పేరు — అంటే అతని అమ్మానాన్న పెట్టిన పేరు — శ్రీనివాస మూర్తి!

చక్రపాణికో గమ్మత్తయిన అలవాటుంది. కనిపించిన ప్రతి వాళ్ళ చేతులు చూచి, వారి వ్రేళ్ళకున్న శంఖు, చక్రాకారాల్లో వుండే రేఖల్ని బట్టి వాళ్ల వాళ్ళ అదృష్టాల్ని అంచనా వేసి చెప్పుంటాడు — ఏక చక్రే మహాభోగి, ద్విచక్రే రాజభోగి అంటూ! చక్రపాణి రెండు చేతుల్లోను అన్ని చక్రాలే వున్నాయని తెలియగానే ఎవరో

సరదాగా, అతని అసలు పేరులోని అర్థం చెడకుండా, చేతిలో చక్రాలున్నవాడు గనుక చక్రపాణి'' అన్నారు. అప్పట్నుంచి అతడ్ని అందరూ చక్రపాణి అనే పిలుస్తారు.

చక్రపాణికి ఆవులన్నా, ఆడపిల్లలన్నా, ఆఫీసు పనన్నా అమితమైన శ్రద్ధాభక్తులు!

ఆవులు కనిపిస్తే వాటికి మొక్కి పూజలు చేస్తేగాని తృప్తిపడడు.

ఆడపిల్లలెదురైతే తలొంచుకుని ప్రక్కకి తప్పుకు పోతాడు.

ఆఫీసంటే... ఇంటికంటే గుడి పదిలం అన్నట్టు చూసుకుంటాడు. పది గంటలకు ఆఫీసుకెళ్లాలంటే, పదిగంటలకు ఇంటి దగ్గర బయలుదేరితే చాలనుకుంటారు చాలామంది! చక్రపాణి మాత్రం పదిగంటలకు పది నిముషాలుండగానే ఆఫీసులో వుంటాడు. ఐదు గంటల తర్వాత కనీసం ఐదు నిముషాలైనా గడవందే ఆఫీసునుంచి బయటకు రాడు!

ఇక ఆఫీసు పని విషయానికొస్తే, స్టెనో అయినా అన్ని పనులు, అందరి పనులు అడిగి మరీ చేస్తాడు. అందుకే 'చాదస్తం మనిషి' అని చాటున అనుకున్నా, చక్రపాణి అంటే ఆఫీసులో అందరికి చాల ఇష్టం.

చక్రపాణి అంటే వాళ్ళ ఆఫీసరు క్కూడ కొండంత అభిమానం. చక్రపాణి శివరాత్రికి, వాళ్ళ నాన్న తద్దినానికి తప్ప ఇంకెప్పుడూ ఆఫీసుకు శలవు పెట్టడు. అందుకే వాళ్ళాఫీసరుకి అంత కారణమడకుండా శలవివ్వగలిగినంత — అభిమానం. ఎంతో బుద్ధిమంతుడని చక్రపాణికి వాళ్ళమ్మాయినిచ్చి పెళ్ళి చేద్దామని కూడా అనుకున్నాడో బలహీన క్షణాన! కాని, ''చాదస్తం మనిషితో ఏం సుఖపడుతుందిలే'' అనుకుని వట్టి అభిమానంతోనే సరి పెట్టుకున్నాడు.

చక్రపాణికి ఉద్యోగం చేయవలసిన అవసరం ఏమీ లేదు. అందునా అమలాపురం నుంచి హైదరాబాదు వచ్చి చేయాల్సిన అవసరం అసలే లేదు. అమలాపురంలో పాతికెకరాల మాగాణి, పదెకరాల కొబ్బరి తోట, రెండు బియ్యం మిల్లులు, కొబ్బరి బొండాంలాంటి ముద్దొచ్చే మేనత్త కూతురు — అన్నీ వదిలేసి హైదరాబాదొచ్చేటపుడు 'నువ్వు వూరొదిలి వెళ్ళి పోతేనే బతక్కనో మనవడా' అని ఏడ్చి గోల చేసిన వాళ్ళ బామ్మను కూడా లెక్క చేయలేదు.

* * *

పుచ్చ పువ్వులు పరచినట్లుగా వెన్నెల కాస్తోంది!

కైలాస గిరులు లేగదూడల్లా అందంగా వున్నాయి!

శివతాండవ సందర్శనం కోసం ప్రమదగణాలన్ని ఎవరెవరి వుచితాసనాల్లో వాళ్ళు కూర్చుని వున్నారు.

సంగీత నృత్యాభిమానులు కన్నుల్లో కోటి దివ్వెల విద్యుల్లతలు!

శివతాండవ శుభవేళ కోసం అందరూ ఉత్సాహంతో ఎదురు చూస్తున్నారు.

శివతాండవ సమయం ఆసన్నమవుతూంది! నృత్యావేశంతో శివుడి కాళ్ళు లయబద్ధంగా ఆడుతున్నాయి! అయినా శివుడి కళ్ళు మాత్రం ముఖం ద్వారం వైపే చూస్తున్నాయి!

ఢమరుకం కోసం వెళ్ళిన 'నంది' నృత్య సమయమాసన్న మవుతున్నా తిరిగి రాలేదు. ఎదురు చూపులు చూస్తున్న శివుడి కళ్ళు కోపంతో ఎరుపెక్కాయి. ఢమరుకం లేకుండా



ఇంక్రిమెంట్లు

''ఇద్దరు లేక ముగ్గురు పిల్లలుంటే ప్రభుత్వం వారు ఒక ఇంక్రిమెంట్ ఇస్తారు'' అన్నాడు సీతాపతి భార్యతో.

''మనకు ఆరుగురు పిల్లుకదా అయితే మీకు రెండు ఇంక్రి మెంట్లు వాస్తాయన్న మాట!'' అంది అరుణ సంతోషంగా.

—జి.నాగరాజు (అనంతపురం)

తాను నృత్యం చేయలేదు!

నిముషాలు ఘడియలై తొలి ఝాము గడచి పోయినా 'నంది' జాడలేదు. చూసి చూసి ప్రమదగణాలన్ని ఎవరెవరి నిజ గృహాలకు వారెళ్ళి పోయారు.

శివతాండవం లేకుండానే ఆ రేయి గడచి పోయింది!

సూర్యోదయం వేళకు తిరిగి వచ్చిన నందికి, శివుడికి మాటామాటా పెరిగి చిలికి చిలికి గాలి వానయ్యింది. ఫలితంగా నంది తన బంధు మిత్ర పరివారంతో కైలాసం వదిలి భూలోకం చేరుకున్నాడు.

భూలోకం చేరిన నంది తన బంధుమిత్రులతో హైదరాబాదు నగరం చేరుకుని, తమ కనువైన నడిరోడ్ల పైన నివాసం ఏర్పరచుకున్నాడు.

కాలం గడుస్తోంది!

నందిలేని కైలాసం పాలివ్వని వట్టి ఆవులా అన్పించ సాగింది శివుడికి. నందిని, అతని బంధుమిత్ర పరివారాన్ని కైలాసం రప్పించటం కోసం శివుడు చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. ఆ పని అనితర సాధ్యం అనిపించింది.

నిత్యమూ చిత్తశుద్ధితో ప్రప్రథమంగా తనను పూజించి పునీతుడైన మానవ మాత్రుడు మాత్రమే ఆ పనికి తగిన వాడు! అటువంటి మానవుడు చక్రపాణి ఒక్కడే అని తెలిసికొని,

మనిఆర్డర్



వెంటనే అతడ్ని పిలిపించి, నందిని, అతని పరివారాన్ని తిరిగి కైలాసం చేర్చగల వాడివి 'నీవేనన్నా'డు. అందుక్కావలసిన శక్తి యుక్తు లన్ని ప్రసాదించి, చక్రపాణిని ఓ మహత్తరమైన మనిషిగా తీర్చిదిద్దాడు శివుడు.

కిటికీలోంచి ఎండ కళ్లమీద పడుతుంటే, కలలో నుంచి వాస్తవంలోకి వచ్చాడు చక్రపాణి.

కలలోనుంచి ఇలలో కొచ్చిన చక్రపాణి వెంటనే రాజమండ్రి వచ్చి అక్కడ్నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కేసాడు హైదరాబాదుకి.

చెప్పటం ఆపి పార్వతి కళ్ళలోకి చూసాడు శివుడు. చక్రపాణి పట్ల అవ్యాజ్యమైన అభిమానం తొణికిసలాడింది పార్వతి కన్నుల్లో!

* * *

హైదరాబాదొచ్చిన కొన్నాళ్ళకి ఊరు చూద్దామని వెళ్ళిన చక్రపాణికి ఏనుగెక్కినంత సంబరమేసింది!

"ఆబిడ్స్, కోటి, సుల్తాన్ బజార్, చిక్కడపల్లి — అబ్బ! ఎంత అందంగా వుందో హైదరాబాదు నగరం అనుకున్నాడు. పెద్ద పెద్ద భవంతులు, అందమైన సినిమా థియేటర్లు, డబుల్ డక్కర్ బస్సులు, చీమల బారుల్లా చిన్న కార్లు, స్కూటర్లు, వీటన్నింటి మధ్యా....." చక్రపాణి కళ్ళు మిల మిల మెరిసాయి.

చక్రపాణి సంబరానికి కారణం డబుల్ డక్కర్ బస్సులు కాదు, చీమల బారుల్లాంటి చిన్న కార్లూ కాదు!

ప్రతి శివాలయంలోను నంది విగ్రహా లున్నట్లుగా అన్ని ముఖ్యరహదార్ల మధ్యలోను, చౌరాస్తాల్లోను, కూర్చుని, నుంచుని, నడుస్తూ ఇలా రకరకాల భంగిమల్లో వున్న చిన్నవి, పెద్దవి, నల్లనివి, తెల్లనివి అయిన రకరకాల, రంగురంగుల ఆవుల్ని చూడగానే చక్రపాణికి ఐరావతమెక్కినంత సంబరమేసింది.


వచ్చే పోయే మనుషులు, స్కూళ్ళకెళ్ళే చిన్న పిల్లలు, రణగొణ ధ్వనులతో నడిచే బస్సులు, కార్లు, స్కూటర్లు, సైకిళ్ళతో రోడ్లన్నీ రద్దీగా ఉన్నాయి. అంత రద్దీలో కూడా నిశ్చలంగా, నిర్భయంగా నగరం నడి మధ్యలో తమ ధోరణే తమదన్నట్లుగా నగరవాసులతో పాటు సహ జీవనం సాగిస్తున్న ఆవుల్ని చూసి చక్రపాణికి భలే ముచ్చటేసింది!

కొన్ని ఆవులు నిల్చున్న చోటే 'పేడ' వేస్తున్నాయి! ఆ పేడ మీదుగా బస్సులు, కార్లు పోతుంటే, ఆ వేగానికి పేడ చింది, ప్రక్కన నడిచే వాళ్ళ మీద అక్షింతల్లా పడుతుంటే — ఆ దృశ్యం హోళీనాటి వసంతోత్సవంలా తోచింది చక్రపాణికి!

ఒక కుర్రాడయితే క్రొత్తగా నేర్చుకున్నాడేమో సైకిల్ పాపం! రోడ్డు మధ్యగా నడిచే ఓ ఆవు రెండు కాళ్ళ మధ్యకు పోయింది సైకిలు! బోర్లపడి పోయాడు కుర్రాడు. భలే నవ్వు వచ్చింది చక్రపాణికి!

ఇంకో చోట, మునిసిపాలిటీ వాళ్ళ చెత్తకుండీ కాబోలు! దాదాపు పదిపదిహేను ఆవులు దాని చుట్టూ చేరి, చెత్తకాగితాల్ని కొసరి కొసరి తింటున్నాయి! తమతో పాటు చెత్తకుండీ లో దొరికేది తినడానికి కొచ్చిన ఓ కుక్కను రెండు ఆవులు తలలతో పొడిచి, రోడ్డుదాటి పరిగెత్తి పోయేవరకు తరుముతుంటే, చక్ర పాణికి, విజయనగర సామ్రాజ్య స్థాపనకు ముందు ఆ ప్రాంతంలో కుందేళ్ళు వేట కుక్కలను తరిమి కొట్టిన కథ జ్ఞాపకం వచ్చి, ఆహా! ఏమి పౌరుషం ఈ ఆవులకు అను కున్నాడు.

ఎమ్మెల్లే. —శేఖర






రూపాయలు

ఇసుకలో అక్కడక్కడ అయిదు పైసల బిళ్ళలు పడేస్తున్నాడు పార్థు.

"నీ కేవన్నా పిచ్చా? అలా డబ్బులు పారేస్తున్నావు" అడిగాడు సారధి.

"కాదు, అయిదు పైసల కోసం వంగే వాళ్ళ జేబుల్లోంచి రూపాయలు కింద పడుతాయి" చెప్పాడు పార్థు.

—'విన్నింగ్‌వన్' (తెనాలి)

సెక్రటేరియట్ ఎదురుగా రోడ్డు మధ్యలో ఇనుప కటకటాల మధ్య రంగు రంగుల అందమైన పూల చెట్లు! ఆ చెట్లను మాకోసమే పెంచారు అన్నట్లు ఆబగా, ఆర్తిగా తింటున్న ఆవుల్ని చూసి చక్రపాణి కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి. 'పాపం! ఆకలి మీదున్నట్లున్నాయి' అనుకున్నాడు.

నగరంలోని పెద్ద పెద్ద రోడ్లనింటిలోను ఇటువంటి దృశ్యాలే!

సాయంత్రం వరకు అలా ఊరంతా తిరుగుతూనే వున్నాడు. తిరిగి తిరిగి మళ్ళీ 'కోటి' సెంటర్‌కు చేరుకున్నాడు.

రోడ్డు మధ్యలో, ఉదయం నుంచి తిన్న చెత్తను నెమరు వేసుకుంటూ నిలబడి ఉన్న ఓ ఆవు అతని దృష్టిని ఆకర్షించింది.

గోధుమ రంగు శరీరం మీద అక్కడక్కడా తెల్లని మచ్చలు. పట్టుకుచ్చులాంటి పొడవైన నల్లటి తోక! బంగారు ఛాయతో మెరుస్తున్న తెల్ల మచ్చలు. ఆ గోధుమ రంగు ఆవును చూస్తుంటే వాళ్ళూరి శివాలయంలో వున్న నంది విగ్రహం గుర్తొచ్చింది చక్రపాణికి.

మనస్సంతా భక్తితో పులకించి పోయింది! ఒక్క క్షణం కాలం — దాన్ని వెన్ను నిమిరి, మెడ క్రింద మెత్తటి చర్మాన్ని నవరించి, భక్తితో మొక్కాలని — మనస్సేదో పుణ్యలోకాలకు తరలి పోయింది.

ప్రొఫెసర్ ఎస్. రవిప్రకాష్

# లక్కీనెంబర్

* ఏ. కృష్ణారెడ్డి (భీంగల్) లక్కీనంబర్—3.

* డి. కిశోర్‌కుమార్ (మెదక్) లక్కీనంబర్—3.

* ఏ. ఉమాకాంతం (వరంగల్) లక్కీనంబర్—4.

* ఏ. నగేష్‌బాబు (సూళ్ళూరుపేట) లక్కీనంబర్—6.

* ఏ. రమేష్ (వరంగల్) లక్కీనంబర్—6.

* యం. సోమయ్య (వరంగల్) లక్కీనంబర్—3.

* ఆర్. సిద్దేశ్వరి (గూడూరు) లక్కీనంబర్—3.

* యన్. యుగంధరరెడ్డి (హైదర్‌గూడ) లక్కీనంబర్—9.

* కె. నర్సింగ్‌రావు (మెట్టుగడ్డ) లక్కీనంబర్—5.

* జె. కృష్ణ (ఇల్లందు) లక్కీనంబర్—9.

* వి. లక్ష్మీకాంతమ్మ (ప్రొద్దుటూరు) లక్కీనంబర్—8.

* బి.వి.వి. సత్యనారాయణ (రాజమండ్రి) లక్కీనంబర్—4.

* కె. రామకృష్ణ (ఇల్లందు) లక్కీనంబర్—5.

* యస్. రామస్వామి (బంజారహిల్స్) లక్కీనంబర్—6.

* టి. శ్రీహరిరావు (విజయవాడ) లక్కీనంబర్—9.

* పి. లక్ష్మణ్ (గోదావరిఖని) లక్కీనంబర్—7.

* జె. సైదాని (గుంటూరు) లక్కీనంబర్—9.

* పి.వి.వి.కె. సుబ్బారావు (అమలాపురం) లక్కీనంబర్—6.

* పి. వెంకటేశ్వరరావు (కొమరహాలు) లక్కీనంబర్—3.

* కె.వి. కాంతారావు (కాజీపేట) లక్కీనంబర్—4.

* యన్. సురేష్‌రావ్ (నాంపల్లి) లక్కీనంబర్—3.

* యం. మురళీ మనోహర్ (గోషామహల్) లక్కీనంబర్—7.

* జి. సుదర్శన్ (హైదరాబాద్) లక్కీనంబర్—6.

* కె. సురేష్‌బాబు (ప్రొద్దుటూరు) లక్కీనంబర్—8.

* నరేష్ గోయల్ (ఎల్లందు) లక్కీనంబర్—3.

* యస్. భావనారాయణ (విజయవాడ) లక్కీనంబర్—3.

* యు. కృష్ణమూర్తి (నిజామాబాద్) లక్కీనంబర్—9.

* యస్. నబిరసూల్ (కల్యాణదుర్గం) లక్కీనంబర్—7.

* ఆర్. చిన్నమునాయుడు (విశాఖపట్నం) లక్కీనంబర్—3.

* పి. జోగారెడ్డి (హైదరాబాద్) లక్కీనంబర్—6.

* జె. రాధ (ఖమ్మం) లక్కీనంబర్—5.

* ఇ. శ్రీనివాసరెడ్డి (గుంటూరు) లక్కీనంబర్—6.

* యస్. కృష్ణారావు (హైదరాబాద్) లక్కీనంబర్—9.

* పి. చంద్రశేఖరన్ (హైదరాబాద్) లక్కీనంబర్—8.

* సి. జయశ్రీ (పటంచెరు) లక్కీనంబర్—3.

* యం. వేణుగోపాల్ (సిద్దిపేట) లక్కీనంబర్—6.

* యస్. సుధాకర్ (నంద్యాల) లక్కీనంబర్—2.

* ఆర్. సంపత్‌కుమార్, (కర్నూలు) లక్కీనంబర్—6.

* యం. శ్రీనివాసరావు, (నంద్యాల) లక్కీనంబర్—9.

* జి.వి.యస్.యస్. ప్రసాద్, (కొడుమూర్) లక్కీనంబర్—1.

* సయ్యద్ అబ్దుల్ నబీ, (యల్లందు) లక్కీనంబర్—6.

* బి. రాజేందర్, (వరంగల్) లక్కీనంబర్—3.

* ఏ. గంగాధర్, (అయిలాపూర్) లక్కీనంబర్—6.

* జి.కె. బాలకృష్ణన్ (విజయవాడ) లక్కీనంబర్—8.

* బి.కె. దుర్గారావు, (ఏలూరు) లక్కీనంబర్—1.

* ఐ. సత్యనారాయణ, (పాలకొల్లు) లక్కీనంబర్—6.

* సి. వెంకట్రామయ్య, (లచ్చిపేట) లక్కీనంబర్—3.

* కె. వెంకటనారాయణ, (గన్నవరం) లక్కీనంబర్—7.

* ఎ.వి.యస్. ప్రసాద్, (రామచంద్రాపురం) లక్కీనంబర్—3.

* ఎస్. సంపత్‌కుమార్, (వరంగల్) లక్కీనంబర్—7.

* కె. రామస్వామి, (హుజూరాబాద్) లక్కీనంబర్—9.

---

పాద రక్షలు ప్రక్కన విడిచి, చేతులు జోడించి, దాన్ని వెన్ను నవరించి — భక్తితో

కన్నులరమోడ్పులు కాగా చేతులు జోడించాడు! భక్తి పారవశ్యంలో మూసిన కళ్ళు తెరిచేలోపల, ఆవు వెనక్కాలితో ఒక్కటిచ్చు కోవటం, చక్రపాణి ఎగిరి పదిగజాల దూరంలో పడటం ఒక్కసారే జరిగాయి!

ముందు పళ్ళు రెండు క్రింద పడి దానిమ్మ గింజల్లా మెరిసాయి! మూతి కోనసీమ కొబ్బరి బొండాంలా వాచింది! చుట్టూ మూగిన జనం మధ్యలో నిల్చోటానికి చెప్పలేనంత సిగ్గేసింది. కళ్ళు బైర్లు కమ్మి, నిల్చున్న చోటనే కుప్పలా కూలి పోయాడు!

నగరం నడి మధ్యలో జరిగిన ఈ వింత సంఘటనకు ప్రజల్లో సంచలనం రేగింది! నగరంలో రోడ్ల మీద ఆవులు, ఎద్దులు లాంటి పశువులు తిరకుండా చేయాలని అధికారుల మీద వత్తిడి తీసుకు వచ్చారు.

పదిరోజుల విశ్రాంతి తర్వాత బజారుల్లో కొచ్చిన చక్రపాణికి రోడ్ల మీద ఒక్క ఆవుకూడా కన్పించ లేదు.

కైలాసంలో ఎప్పటిలానే పుచ్చ పువ్వులా వెన్నెల కాస్తోంది. నంది, అతని మిత్ర పరివారము శివతాండ వానికి కావలసిన ఏర్పాట్లలో మునిగి వున్నారు.

*